విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189


TEL TEL 12230

# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్ ఆదివారం 20 జులై 2025 పేజీలు : 6 వెల : 2.00

## 2027 నాటికి మూడో అతి పెద్ద ఆర్థికశక్తిగా భారత్: అమిత్ షా



ఎన్డీఏ పాలనలో భారత్ ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడుతూ.. వేగంగా ముందుకు వెళ్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. 2027 నాటికి దేశం ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఉత్తరాఖండ్‌లోని రుద్రపుర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో అమిత్ షా ప్రసంగిస్తూ.. ఈ వ్యాఖ్యలు చేశారు. 2014లో భాజపా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి దేశంలో అభివృద్ధి పరుగులు పెడుతోందన్నారు. పదేళ్లలో దేశాభివృద్ధిలో 60శాతం పెరుగుదల చోటుచేసుకుందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా 45వేల కిలో మీటర్ల రైల్వే లైన్లు, రోడ్లు నిర్మించామని అమిత్ షా అన్నారు. ప్రధానిగా ఉన్న సమయంలో అటల్ బిహారీ వాజ్‌పేయీ దేశాన్ని 11వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చితే.. మోదీ దానిని నాలుగో స్థానానికి తీసుకువచ్చారన్నారు. త్వరలో భారత్‌ను ప్రపంచంలోనే మూడో ఆర్థిక శక్తిగా మార్చేందుకు తమ ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. 2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలబెడతానని ప్రధాని మోదీ ప్రతిజ్ఞ చేశారని.. దానికోసం తామందరం పని చేస్తున్నామని అన్నారు. దేవభూమిగా పేరుగాంచిన ఉత్తరాఖండ్‌కు రానున్న రోజుల్లో ప్రపంచం నలుమూలల నుంచి అనేక మంది పర్యాటకులు వచ్చేలా పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తామని అక్కడి ప్రజలకు హామీ ఇచ్చారు. దేశ ఆర్థిక వృద్ధిని తెలియజేసే ఐఎంఎఫ్ అంచనాలను ఉటంకిస్తూ అమెరికా, చైనా, జర్మనీ మాత్రమే ప్రపంచ ఆర్థిక ర్యాంకింగ్స్‌లో మనకంటే ముందు ఉన్నాయని అమిత్ షా అన్నారు. ఇదే విధంగా మనం ముందుకు సాగితే మరో మూడేళ్లలో జర్మనీని దాటుకొని. మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని పేర్కొన్నారు. ఇందుకోసం మూలధన వ్యయాల పెంపు, సులభతర వ్యాపార నిర్వహణ, దేశంలో పెట్టుబడులు పెట్టడానికి ప్రపంచంలోని వివిధ కంపెనీలను ఆహ్వానించడం మొదలైన చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పలుచోట్ల భారీ వర్షం..




తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పలు చోట్ల భారీ వర్షం కురుస్తోంది. ముఖ్యంగా గ్రేటర్ లో మరోసారి కుండపోతగా వర్షం పడుతోంది. జీడిమెట్ల, కొంపల్లి, సుచిత్ర, బాలానగర్, బోయినపల్లి, ఆల్వాల్, మల్కాజ్‌గిరి, మౌలాలి, బేగంపేట్, మలక్‌పేట్, చార్మినార్, ముషీరాబాద్, అబిడ్స్, కోటి, హిమాయత్ నగర్, కాచిగూడ, లక్డీకాపూల్, ఖైరతాబాద్, అమీర్ పేట్, అశోక్ నగర్, సికింద్రాబాద్, ఉప్పల్, ముషీరాబాద్, బంజారాహిల్స్, ఓయూ, తార్నాక, నాచారం, మల్లాపూర్, హబ్సిగూడ, కొత్తపేట, హయత్ నగర్, వనస్థలిపురం, ఎల్‌బీ నగర్, దిల్‌సుఖ్‌నగర్, చంపాపేట, సరూర్‌నగర్, గాజుల రామారం, కుత్బుల్లాపూర్, నిజాంపేట్, మియాపూర్, లింగంపల్లి, బాచుపల్లి, హఫీజ్‌పేట్, ఈసీఐఎల్, కప్రా, నేరేడ్‌మెట్, విద్యానగర్, నల్లకుంట తదితర ప్రాంతాల్లో వాన దంచికొడుతోంది. తీవ్ర వర్షం కారణంగా రోడ్లన్నీ జలమయం అయ్యాయి. ఆఫీసు నుంచి ఇళ్లకు వెళ్లే టైమ్ కావడంతో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రానున్న రెండు గంటల్లో నగరంలో పలు చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన భారీవర్షం కురిసే అవకాశముందని జిహెచ్ఎంసి పేర్కొంది. ప్రజలు ఇళ్ల నుంచి బయటకురాకూడదని.. ముఖ్యంగా వరదనీటితో నిండిన ప్రాంతాల్లో తిరగకూడదని హెచ్చరించింది. వర్షాల కారణంగా ఏమైన సమస్యలు తలెత్తితే వెంటనే 040-29555500, 9000113667 టోల్ ఫ్రీ నెంబర్లు కాల్ చేయాలని సూచించింది. నైరుతి రుతుపవనాల ప్రభావంతో తెలంగాణలో మరో ఐదు రోజులపాటు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## మహిళలు సంకల్పం, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి



**-కరీంనగర్ జిల్లా మహిళా శక్తికి నిదర్శనం కావాలి...**
**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి...**

కరీంనగర్ ప్రభుత్వం మహిళల కోసం ఇస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని సంకల్పం, ఆత్మవిశ్వాసంతో ముందుకెళుతూ ఆర్థిక సాధికారత సాధించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కరీంనగర్ నియోజకవర్గ స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాలను జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, మెప్మా ఆధ్వర్యంలో కళాభారతిలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఆ దిశగా మహిళలకు ఉపాధి మార్గం చూపడంలో జిల్లా ముందు వరుసలో నిలుస్తోందని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ఒక్క కరీంనగర్ అర్బన్ లోనే సుమారు 40 కోట్ల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాలు అందజేశామని అన్నారు. అందరూ ఒకే రకమైన యూనిట్లు కాకుండా ప్రజా అవసరాలను బట్టి రకరకాల వ్యాపారాలను ప్రారంభించి తద్వారా అభివృద్ధి సాధించాలని అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ నుండి శానిటేషన్ వర్కర్లకు కావలసిన యూనిఫామ్ కుట్టిచ్చే బాధ్యతలు కూడా స్వయం సహాయ సంఘాలకు ఇస్తున్నామని అన్నారు. అనంతరం స్వయం సహాయక సంఘాల సభ్యులకు బ్యాంకు లింకేజీ రుణాలు, లోన్ బీమా, ఆర్టీసీ అద్దె బస్సుల నుండి వచ్చిన ఆదాయం, యూనిఫామ్ కుట్టు చార్జీలు సంబంధించిన చెక్కులను అందజేశారు. బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకుని అత్యుత్తమ లాభాలు గడిచిన 12 మంది సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ వేణుమాధవ్, డి ఆర్ డి ఓ శ్రీధర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గంగానదిలో తేలుతున్న 3 క్వింటాళ్ల రాయి

### శ్రీరాముడి లీల అంటూ భక్తుల పూజలు




ఉత్తర్ ప్రదేశ్ లోని ఘాజియాపూర్ లో వింత ఘటన చోటు చేసుకుంది. గంగానదిలో భారీ రాయి తేలుతూ కనిపించింది. సుమారు 3 క్వింటాళ్ల బరువున్న రాయి నీటిపై తేలుతూ కనిపించడంతో ఇది శ్రీరాముడి లీల అంటూ పూజలు చేస్తున్నారు జనం. ఇందుకు సంబందించిన వీడియో నెట్టింట వైరల్ గా మారింది. విన్న ఎవరికైనా ఆశ్చర్యాన్ని కలిగించే ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. ఉత్తర్ ప్రదేశ్ లోని ఘాజియాపూర్ లో గంగానదిలో భారీ రాయి తేలుతున్న వీడియో నెట్టింట వైరల్ గా మారింది. సుమారు 3 క్వింటాళ్ల బరువున్న రాయి నీటిపై అలవోకగా తేలడం చూసి ఆశ్చర్యపోయిన స్థానికులు ఇది శ్రీరాముడి లీల అంటూ పూజలు ప్రారంభించారు. ఈ రాయికి రామసేతుతో సంబంధం ఉందని అంటున్నారు భక్తులు. నదిలో తేలుతున్న రాయిని ఒడ్డుకు తీసుకొచ్చి తాడుతో కట్టి పూజలు చేస్తున్నారు భక్తులు. గంగానదిలో తేలుతున్న రాయి త్రేతాయుగం కాలం నాటిదని కొంతమంది.. విష్ణువు, శివుడికి సంకేతమని మరికొంతమంది అభిప్రాయపడుతున్నారు. అయితే కొంతమంది మాత్రం.. ఈ రాయికి దైవంతో ఎలాంటి సంబంధం లేదని, ఇది అగ్నిపర్వత లావాలో ఏర్పడ్డ ప్యూమిస్ రాయి అని అంటున్నారు. ప్యూమిస్ రాళ్ళు నీటిలో తేలుతాయని సోషల్ మీడియాలో పలువురు నెటిజన్స్ కామెంట్ చేస్తున్నారు. ఈ ఘటనపై సోషల్ మీడియాలో మిశ్రమ స్పందనలు వస్తున్నాయి.. కొంతమంది దీనికి దైవం, పురాణాలతో సంబంధం ఉందని వాదిస్తుంటే మరికొంతమంది సైంటిఫిక్ రీజన్స్ తో వారి వాదనను కొట్టిపడేస్తున్నారు.

## హుజూరాబాద్ బీజేపీ పాలిటిక్స్ హైదరాబాద్ శామీర్ పేటకు

## చేయబోతున్నారనేది ఉత్కంఠ



తెలంగాణ బీజేపీలో తాజా పరిణామాలు ఆసక్తిగా మారాయి. హుజూరాబాద్ బీజేపీ పాలిటిక్స్ హైదరాబాద్ శామీర్ పేటకు చేరాయి. ఈటల రాజేందర్ వెంట 20 ఏళ్లుగా నడుస్తున్న తమకు బీజేపీలో పార్టీ పదవులు, బాధ్యతలు దక్కడం లేదని ఈటల అనుచరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు తమ భవిష్యత్ కార్యాచరణపై చర్చించేందుకు హుజూరాబాద్ బీజేపీ నేతలు, కార్యకర్తలు ఇవాళ ఉదయమే పెద్ద సంఖ్యలో శామీర్ పేటలోని ఈటల రాజేందర్ నివాసానికి చేరుకున్నారు. పార్టీలో ప్రయార్టీ లేదని, బండి సంజయ్ వర్గం తమను పట్టించుకోవడం లేదని ఈటల వర్గానికి చెందిన హుజూరాబాద్ నియోజకవర్గ బీజేపీ ఇన్ చార్జి గౌతం రెడ్డి రాజీనామా చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ తమ ను పట్టించుకోవడం లేదని ఈటల వర్గం ఆవేదన వ్యక్తం చేస్తున్న వేళ ఈ పరిణామాలు చోటు చేసుకోవడం తెలంగాణ బీజేపీలో సంచలనంగా మారాయి. తన నివాసానికి వచ్చిన అనుచరులతో ఈటల ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన అనుచరులు మాట్లాడుతూ మమ్మల్నీ నియోజకవర్గంలో పాత బీజేపీ, కొత్త బీజేపీ అని మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ టికెట్లు పాతవారికే ఇస్తారని అంటున్నారని, ఈటల రాజేందర్ టికెట్లు ఇవ్వరని చెబుతున్నారని మరి మా బతుకులు ఏం కావాలని అడిగారు. మా సంగతి ఏంటో తెల్చే వరకు మేము భోజనం చేయము. మేము ఇక్కడి నుంచి కదలమన్నారు. 20 ఏళ్లుగా మీ వెంట నడిచినందుకు మా నోట్లో అన్నం పెడతారో లేక మట్టి కొడతారో మీరే చెప్పాలన్న అంటూ ఈటల ముందు ఆవేదన వ్యక్తం చేశారు. ఈటల విషయంలో గత కొంత కాలంగా పార్టీలో జోరుగా చర్చ జరుగుతోంది. రాష్ట్ర అధ్యక్ష పదవి ఈటలకు దక్కబోతుందన్న టాక్ బలంగా వినిపించింది. కానీ చివరి నిమిషంలో ఏం జరిగిందో ఏమో కానీ అధిష్టానం రామచందర్ రావు పేరును ఖరారు చేసింది. అధిష్టానం తీసుకున్న నిర్ణయంపై బీజేపీ శ్రేణుల్లో విస్మయం వ్యక్తం అయింది. ఈ నిర్ణయం పట్ల అసంతృప్తితో ఎమ్మెల్యే రాజాసింగ్ బీజేపీ రాజీనామా చేశారు. రాష్ట్రం నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో ఇంతలో హుజూరాబాద్ చోటు చేసుకుంటున్న పరిణామాలకు బండి వర్సెస్ ఈటల మధ్య వర్గపోరు అనే చర్చ బయటకు వస్తోంది. అసలే త్వరలో స్థానిక సంస్థలకు ఎన్నికలు జరగబోతున్నాయి. ఇటువంటి తరుణంలో ఈ చిచ్చు రాజుకోవడం ఈ క్రమంలో తన అనుచరులకు ఈటల ఎలాంటి దిశానిర్దేశం చేయబోతున్నారనేది ఉత్కంఠగా మారింది.

## ఘనంగా శ్రీ ఉజ్జయిని మహంకాళి దేవాలయ వార్షికోత్సవ వేడుకలు...



**చేగుంట జూలై 19(మన వార్త ప్రతినిధి నరేందర్)**
చేగుంట మండల కేంద్రంలోని శ్రీ మహంకాళి మాత దేవాలయ ఆషాడ మాస బోనాల జాతర ఉత్సవాలు, దేవాలయ ద్వితీయ వార్షికోత్సవ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు, ఉత్సవాల్లో భాగంగా నేడు గోపూజ, గణపతి పూజ, పుణ్యాహవాచనము, హెూమము, పూర్ణహుతి, తో పాటు స్థానిక హనుమాన్ దేవాలయం నుండి 108 కలశములచే ఊరేగింపుగా శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి దేవాలయం వరకు వచ్చి అమ్మవారికి అభిషేకం నిర్వహించారు, అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షుడు ఉసికే శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి నుండి ఈ నెల 22వ తేదీ వరకు దేవాలయ వార్షికోత్సవ ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని చేగుంట ప్రజలే కాకుండా వివిధ మండలాల నుండి భక్తులు పెద్ద ఎత్తున హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కావాలని తెలిపారు, ఆదివారం అమ్మవారికి బోనాల ఊరేగింపు ఉంటుందని అదేవిధంగా సోమవారం ఫలహార బండి ఊరేగింపు చేయడం జరుగుతుందని భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి కృపకు పాత్రులై అమ్మవారి కృపా కటాక్షాలు పొందాలని ఆయన కోరారు, అమ్మవారు కృపా కటాక్షాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసే పాడిపంటలు బాగుండాలని వారు అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఉసుకే శ్రీనివాస్ తో పాటు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలలో అధికారుల విధి నిర్వహణపై విద్యార్థులకు అవగాహన...



**-చిన్న శంకరం పేట...**
**జూలై 19(మన వార్త ప్రతినిధి నరేందర్)**
బ్యాగ్ లెస్ డే సందర్భంగ విద్యార్థులకు ప్రభుత్వ కార్యాలయాలు అధికారుల విధి నిర్వహణపై అవగాహన కల్పించినట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దీప్లా రాథోడ్ అన్నారు, చిన్న శంకరంపేట మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ర్యాలీగా వెళ్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్, తాసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గ్రామపంచాయతీ కార్యాలయం, తదితర ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు వారి విధి నిర్వహణపై విద్యార్థులకు అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దీప్లా రాథోడ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడో శనివారం బ్యాగ్ లెస్ డే నిర్వహించడం జరుగుతుందని, దానిలో భాగంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలలో అధికారుల విధి నిర్వహణపై అవగాహన కల్పించడం జరిగింది అని తెలిపారు, తాసిల్దార్ కార్యాలయంలో ప్రజలకు వచ్చే సమస్యలు వాటి పరిష్కారం కోసం సూచించడం జరిగిందని, పోలీస్ స్టేషన్లో పోలీసుల పనితీరు ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులు వాటిపై ఎలా స్పందించాలో అనే విషయాలను విద్యార్థులకు సూచించిన తెలిపారు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రికి వచ్చే రోగులు వివిధ రోగాలకు సంబంధించిన మందులు వాటి వాడకంపై విద్యార్థులకు సూచించినట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు తో పాటు ఉపాధ్యాయులు కర్రె పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సవాలకు ముందే రోడ్డు పూర్తి చెయ్యకపోతే దిగ్బంధం చేస్తాం



**-బిఆర్ఎస్ హెచ్చరిక...**
**జహీరాబాద్, జులై 19 (మన వార్త):** జహీరాబాద్ నుండి బోనస్ పూర్ వరకు బిటి రోడ్డు పునరుద్ధరణ పనులను వెంటనే చేపట్టేలా చర్యలు తీసుకోవాలని, మాజీ సర్పంచులు, ఎంపీటీసీ లతో కలిసి బిఆర్ఎస్ జహీరాబాద్ మండల అధ్యక్షులు తట్టు నారాయణ రోడ్లు భవనాలు జహీరాబాద్ డివిజన్ కార్యాలయంలో దరఖాస్తు ఇచ్చారు. జహీరాబాద్ నుండి బోనస్ పూర్ వరకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం జహీరాబాద్ ఎమ్మెల్యే కె మానిక్ రావు, ఉమ్మడి మెదక్ జిల్లా డిసిఎమ్ఎస్ చైర్మన్ శివకుమార్ లు మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే టి హరీష్ రావు సహకారంతో బీటీ రోడ్డు పనుల పునరుద్ధరణకు నాలుగు కోట్ల 36 లక్షల రూపాయలను మంజూరు చేయించారని దరఖాస్తులో పేర్కొన్నారు. అధికారుల నిర్లక్ష్యంతో కాంట్రాక్టర్ ఇప్పటి వరకు పనులు చేపట్టలేదని, గత సంవత్సరం శేఖాపూర్ షేక్ శాబొద్దిన్ దర్గా ఉర్సు ఉత్సవాల ముందు రోడ్డు పనులు ప్రారంభిస్తామని చెప్పి కాంగ్రెస్ నాయకులు హడావిడి చేసి, తూతూ మంత్రంగా షేఖాపూర్ ప్రధాన రోడ్డుపై కంకర వేసి వదిలేశారని ఆరోపించారు. ఇట్టి రోడ్డు మీదుగా ప్రతిరోజు వేల వాహనాలు ఆనేగుంట, మల్చల్మా, గొట్టిగార్ పల్లి, వెంకటా పూర్, కుంచారం, తాండూర్, చించోలి తదితర రూట్లలో ప్రజలు ప్రయాణాలు సాగిస్తుంటారని, రోడ్డు గుంతల మయంగా మారడంతో అనేక మంది వాహనదారులు ప్రమాదాలకు గురయ్యారని, కొందరు ప్రాణాలను సైతం కోల్పోవడం జరిగిందని వివరించారు. షేఖ్ శాబొద్దిన్ దర్గా ఉత్సవాల కంటే ముందే రోడ్డు పనులు పూర్తి చెయ్యక పోతే ప్రజలను సమీకరించి రోడ్డు దిగ్బంధం చేస్తామని తట్టు నారాయణ హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు చిన్నారెడ్డి, జగదీష్, మాజీ ఎంపీటీసీ లు ప్రేమ్ బాణోత్, ఇస్మాయిల్, మోయిన్, బిఆర్ఎస్ నాయకులు వహీద్ అలీ, హీరురాథోడ్, విజయ్ రాథోడ్, మహబూబ్ ఖాన్, సికిందర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సమస్యలపై పట్టించుకోకుండా పూర్తిగా విఫలమైన పరిపాలన అధికారి..



**వేములవాడ , జూలై 19 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
బోయిన్పల్లి మండలం రత్నంపేట గ్రామంలో సమస్యలతో కొట్టుమిట్టాడుతుంది. ఎన్నో సందర్భాలలో గ్రామ సమస్యలపై పరిపాలన అధికార దృష్టికి తెచ్చిన కూడా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమవుతున్నారు. రత్నంపేట గ్రామపంచాయతీగా ఆవిర్భవించిన సందర్భంలో కల్వర్టు నిర్మాణాన్ని చేపట్టి వర్షపు నీరు పోయే విధంగా గత 30 సంవత్సరాల క్రితం నిర్మాణం చేసినా రు. ఈ మధ్యకాలంలో కల్వర్టు నుంచి వర్షం నీరు పోకుండా కొంతమంది వ్యక్తులు కల్వర్టు మూసివేసినారు. ఇలా చేయడం వల్ల వర్షం వచ్చినప్పుడు నీరు కింది వైపుకు వెళ్లకుండా రోడ్డు మీద నిలవడం వల్ల గ్రామంలోని ప్రజలు, ద్విచక్ర వాహనదారులకు , స్కూల్ పిల్లల ఆటోలకు,తీవ్ర ఇబ్బందులు కలుగుతుంది. సమస్యను పరిష్కరించకుండా కార్యదర్శి జాప్యం చేస్తుంది. ఇప్పటికైనా గ్రామ ప్రజల ఇబ్బందినీ దృష్టిలో పెట్టుకొని సమస్యను పరిష్కరించగలరని జిల్లా కలెక్టర్ అధికార యంత్రంగానికి గ్రామ ప్రజల తరఫున మండల సిపిఎం పార్టీ పక్షాన పత్రిక ముఖంగా గురజాల శ్రీధర్ విజ్ఞప్తి చేయడం జరుగుతుంది.

## షోరూంలో ప్రవేశపెడుతుంది ఆర్టిస్ట్రీ షో బ్రాండెడ్ జ్యువలరీ ఒక విశిష్ట ఆభరణాల ప్రదర్శన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ చందానగర్



**శేరిలింగంపల్లి జులై 19 ( వాన వార్త ప్రతినిధి)**
మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ చందానగర్ షోరూంలో ప్రవేశపెడుతుంది ఆర్టిస్ట్రీ షో బ్రాండెడ్ జ్యువలరీ ఒక విశిష్ట ఆభరణాల ప్రదర్శన.ఈ ప్రదర్శనలో భాగంగా బంగారం, వజ్రాభరణాలు మరియు జాతి రత్నాభరణాలను ప్రదర్శిస్తుంది.ఈ ఆభరణాలు అద్వితీయమైన కళానైపుణ్యతతో అంతులేని హుందాతనంతో కూడినవి.నగిషీ చెక్కిన ప్రతి ఆభరణం తయారు చేసిన వారి అనుభవం ఇంకా కళాత్మకతకి నిదర్శనంగా నిలుస్తూ,ఈ షో యొక్క సందేశం ఆభరణంలో ప్రతి కళ ని బలపరుస్తాయి.ఈ ఆర్టిస్ట్రీ షోని ముఖ్య అతిధులు వినియోగదారులు, శ్రేయోభిలాషులు మరియు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రతినిధుల సమక్షంలో ప్రారంభించారు.ఆర్టిస్ట్రీ షోలో ప్రత్యేక ఆకర్షణలుగా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వారి బ్రాండుల సమాహారం "మైన్" ధ్రువీకరించిన వజ్రాభరణాలు,వివాహం మరియు పార్టీ సంబరాల కోసం,"ఎరా" అన్కట్ వజ్రాలతో పొదిగిన విశిష్ట శ్రేణి, "ప్రెష్యా"జాతిరత్నాభరణాల సముదాయం, "ఎత్నిక్స్"హస్తకళా నైపుణ్యతతో తయారైన ఆభరణాలు,"జోల్" అధునాతన డిజైన్లతో తేలికపాటి ఆభరణాలను ఇష్టపడే మగువల మనసులు దోచుకుంటాయి,డివైన్ భారతీయ ప్రాచీన సంప్రదాయం వ్యక్తం చేసే ఆభరణాలు ఇంకా చిన్నారుల కోసం"స్టార్లెట్" పిల్లల ఆభరణాలు సమకూర్చారు. ఈ ప్రదర్శన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ చందానగర్ షోరూంలో 19 జూలై నుండి 27 జూలై, 2025 వరకు నిర్వహించబడుతుంది.ఈ "ఆర్టిస్ట్రీ షో" సందర్భంగా ప్రతి కొనుగోలు పై ప్రత్యేక ఆఫర్లను పొందండి.బంగారు ఆభరణాల, రత్నాభరణాల తరుగు చార్జీలపై ఫ్లాట్ 30% తగ్గింపు,వజ్రాభరణాల వజ్రాల విలువపైహా 30% వరకు తగ్గింపు పొందండి.మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ నిబద్ధతలో భాగంగా,తమ వినియోగదారులకు 11 న్యాయమైన వాగ్దానాలను అందిస్తుంది.ఖచ్చితమైన తయారీ ధర,రాళ్ల బరువు, నికర బరువు మరియు ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శక ధరల పట్టి,ఆభరణాలకు జీవితకాల ఉచిత నిర్వహణ,పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటప్పుడు బంగారానికి 100 శాతం విలువ మరియు బంగారం మార్పిడిపై శూన్య తగ్గింపు, వజ్రాభరణాల మార్పిడి పై 100 శాతం విలువ, నూరు శాతం బి.ఐ.ఎస్ హాల్ మార్కుతో ధృవీకరించబడిన స్వచ్ఛమైన హుడ్ బంగారం,అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 28-పాయింట్ల నాణ్యత పరీక్షలు నిర్వహించిన ఐజిఐ మరియు జిఐఎ ధృవీకరించిన వజ్రాభరణాలు,బైబ్యాక్ గ్యారెంటీ, నాణ్యతను తనిఖీ చేయడానికి క్యారెట్ ఎనలైజర్,జీవితకాల నిర్వహణ మరియు బాధ్యతాయుతమైన మూలాల నుండి బంగారం సేకరణ వంటి వాగ్దానాలను అందిస్తుంది

## ప్రోటోకాల్ పాటించని అధికారుల పై ఆర్డీవో కు పిర్యాదు



**-దళిత ఎమ్మెల్యే పై వివక్ష్య చూపారని ఆరోపణలు...**
**జహీరాబాద్, జులై 19 (మన వార్త):** సెట్విన్ కార్యాలయంలో శిక్షణ పొందిన అభ్యర్థులకు ధ్రువ పాత్రల పంపిణీ కార్యక్రమంలో అధికారులు ప్రోటోకాల్ పాటించ లేదని జహీరాబాద్ ఆర్డీఓ కు బిఆర్ఎస్ నాయకులు పిర్యాదు చేశారు. రాజ్యాంగ బద్ధంగా ప్రజా ప్రతినిధిగా ఎన్నికైన శాసన (చట్టసభ) సభ్యుడిని ప్రభుత్వ అధికారులు ప్రోటోకాల్ పాటించక పోవడం, వివక్ష చూపడం సిగ్గు చేటని, అది చట్టరీత్య నేరమని అన్నారు. సెట్విన్ ద్వారా శిక్షణ పొందిన అభ్యర్థులకు ధ్రువపత్రాల ను అందించడానికి ఏర్పాటు చేసిన కార్యక్రమ ఫ్లెక్సి లో స్థానిక ఎమ్మెల్యే చిత్ర పటం ఏర్పాటు చేయక పోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. ప్రజా ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ కి, దళిత ప్రజా ప్రతినిధిని అవమాన పరచడం ఎంత వరకు సమంజమని ప్రశ్నించారు. ఇది ముమ్మాటికీ వివక్షే అని, ఎమ్మెల్యే ను అవమాన పరిచిన అధికారుల పై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మచ్చేందర్, మాజీ సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు రవికిరణ్, ఎస్సి సెల్ పట్టణ అధ్యక్షులు శివప్ప, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, సీనియర్ నాయకులు నామా రవికిరణ్, పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు హీరురాతోడ్, మాజీ సర్పంచ్ లు జగదీష్, విజయ్, నాయకులు వహీద్, ఆనందం, ఇస్మాయిల్, వెంకట్, నర్సింహా రెడ్డి, శంకర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ పీటర్స్ టాలెంట్ స్కూల్లో ఘనంగా బోనాలులి




**గజ్వేల్ జూలై 19 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
తెలంగాణ రాష్ట్ర పండుగగా ప్రసిద్ధి చెందిన బోనాల జాతర మహెూత్సవాన్ని సిద్ధిపేట జిల్లా గజ్వేల్ తూప్రాన్ రోడ్డు గల సెయింట్ పీటర్స్ టాలెంట్ స్కూల్లో బోనాలు పండుగ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు విద్యాసంస్థల ఉపాధ్యాయుడు ప్రిన్సిపాల్ ఫాదర్ ఫిలిక్స్ రజిని కరస్పాండెంట్ సేవియర్ జ్యోతి ప్రజ్వలన చేసి, అమ్మవారి చిత్రపటానికి పూలమాల వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ బోనాల పండుగ మతసామరస్యానికి ప్రతీక అని, ఈ పండుగ సమాజంలోని రుగ్మతలను, దుష్టశక్తులను తొలగించి అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. తెలంగాణలో తరతరాలుగా వస్తున్న ఈ బోనాల సంప్రదాయం రోజురోజుకు మరింత వైభవోపేతంగా మారుతోందని, ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో కలిసి ఈ పండుగను ఘనంగా జరుపుకోవాలని సూచించారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులలో వచ్చి పండుగ వాతావరణాన్ని రెట్టింపు చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన "పండగ వచ్చిందే.... బోనాలు చేసుకుందామే తుమ్మెద. మరియు "బోనం మన బోనం బంగారు బోనం...." నృత్యాలు అందరినీ అలరించాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వాణీనికేతన్ హైస్కూల్ లో ఘనంగా బోనాల సంబరాలు..



**ఇల్లంతకుంట జులై 19 (మన వార్త ప్రతినిధి):**
ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వాణినికేతన్ హై స్కూల్లో శనివారం బోనాల సంబరాలు ఘనంగా జరిగాయి.తెలంగాణ సంస్కృతిపై విద్యార్థులకు అవగాహన కల్పించాలనే లక్ష్యంతో శనివారం ఏర్పాటుచేసిన బోనాల కార్యక్రమం ఆకట్టుకుంది.విద్యార్థులు బోనాలు ఎత్తుకొని పాఠశాల నుండి బస్టాండ్ మీదుగా పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకున్నారు.పోత రాజుల విన్యాసాలు,విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను అబ్బురపరిచాయి.కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట శ్రీనివాస్ రెడ్డి,ప్రిన్సిపల్ శ్రీనిధి,ఉపాధ్యాయులు శ్రీనివాస్,సంతోష్,రాజు,రమేష్,తిరుపతి,రాజు,సుమంగళి,శోభసునంద,రేఖ,కళ్యాణి,రేణుక,లావణ్య,మహాలక్ష్మి,జలజ,మౌనిక,రేణుక,శాంత,పద్మ,సునీత,శామీమా లతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు

## లబ్ధిదారులకు చెక్కులను అందజేసిన బీజేపీ నాయకులు



**-కృతజ్ఞతలు తెలిపిన లబ్దిదారులు...**
**నార్సింగి, జులై 19 (మన వార్తా ప్రతినిధి నరేందర్)**
మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్ రావు సహకారం తో నార్సింగి పట్టణ కేంద్రానికి చెందిన లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ కు సంబంధించిన లక్షా నలభై ఎనిమిది వేల చెక్కులను బీజేపీ నాయకులు శనివారం అందజేశారు. చెక్కులను మంజూరు చేసిన రఘునందన రావు, పార్టీ జిల్లా, మండల నాయకులకు లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఉన్న వారికి ఆదుకునే వ్యక్తి రఘునందన్ రావు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు శిర్న చంద్రశేఖర్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సత్య పాల్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు లింగారెడ్డి, పట్టణ అధ్యక్షుడు నరసింహులు, సీనియర్ నాయకులు నరేష్, యాదగిరి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల ఆధ్వర్యంలో ఆషాడ మాసం బోనాలకు.ఏర్పాట్లు



**–ఆషాఢ మాసం బోనాలు విజయవంతం చేయాలి...**

**గజ్వేల్ జూలై 19 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డబల్ బెడ్ రూమ్ అర్హుల ఆధ్వర్యంలో నిర్వహించే ఆషాడమాసం బోనాలను విజయవంతం చేయాలని, డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం అనగా 20 -07 -2025 రోజున ఉదయం నుండి నల్ల పోచమ్మ తల్లి, ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించే కార్యక్రమం విజయవంతం చేయాలని, అమ్మవార్లకు బోనాలు తీసేవారు తీసుకోవచ్చని అవకాశం లేనివారు కొబ్బరికాయలు కొట్టి, అమ్మవార్ల కృపా కటాక్షాలకు పాత్రులు కావాలని కోరారు

## అఖిల భారత జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చెస్ పోటీలు



**గజ్వేల్ జూలై 19 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో అఖిల భారత జర్నలిస్ట్ ఫెడరేషన్,మరియు కృష్ణవేణి టాలెంట్ స్కూల్ సంయుక్తంగా నిర్వహిస్తున్న స్కూలు స్థాయి చెస్ కాంపిటీషన్ కు వివిధ పాఠశాల నుండి విద్యార్థులు హాజరయ్యారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, మాజీ జెడ్పిటిసి పంగ మల్లేశం హాజరయ్యారు కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్సీ యాదవ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు ఆటపాటలతోపాటు మేదస్సును పెంపొందించే ఆటగా వర్ణించడం జరిగింది అంతేకాకుండా ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నటువంటి ఏ బి జె ఎఫ్ మరియు కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ మణికంఠకు ప్రత్యేక అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ మణికంఠ, అకాడమిక్ ఇంచార్జ్ విజయ్ హరీష్ అఖిల భారత జర్నలిస్ట్ ఫెడరేషన్ తెలంగాణ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ రాజలింగం, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు


## ఘనంగా గోరింటాకు మహోత్సవం కార్యక్రమం....



**వేములవాడ జూలై 19 ( మన వార్త ప్రతినిధి)**

విశ్వహిందూ పరిషత్, మాతృశక్తి ,దుర్గ వాహిని ఆధ్వర్యంలో శనివారం వేములవాడ పట్టణంలోని భీమేశ్వర గార్డెన్లో సామూహిక గోరింటాకు ఉత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో పట్టణ మహిళా మణులు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని విశ్వహిందూ పరిషత్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీమతి రుద్రోజు స్వరూప రాణి ప్రారంభించి వారి అమూల్యమైన సందేశాన్ని అందించారు మరియు గోరింటాకు ,మహిళా మణులు అందరూ పెట్టుకొని ఆనందం వ్యక్తం చేశారు. గోరింటాకు, సనాతన ధర్మంలో విశిష్టతను వివరించారు. సామూహిక గోరింటాకు ఉత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉందని మహిళలు చెప్పరు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యద్యక్షులు చేపూరి అశోక్ , జిల్లా కార్యదర్శి ఆదిమూలం విద్యాసాగర్, జిల్లా సహ కార్యదర్శిలు,గడప కిషోర్ రావు, నాగుల రాములు గౌడ్, పట్టణ కార్యదర్శి గౌరిశెట్టి శ్రీనివాస్, మామిడిశెట్టి శరత్, కటకం ప్రశాంత్ అధిక సంఖ్యలో మహిళలు, యువతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న ఆంటీ రేబిస్, ఆంటీ స్నేక్ వినం వ్యాక్సిన్లు...




**–చిన్న శంకరంపేట...**

**జూలై 19 (మన వార్త ప్రతిని నరేందర్)**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుక్క కాటుకు పాముకాటుకు కోతికాటుకు ఆంటీ రేబిస్, ఆంటీ స్నేక్ వీనం,వ్యాక్సిన్ లు అందుబాటులో ఉన్నాయని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కుక్క కరిచిన వెంటనే ఆసుపత్రికి వచ్చి వ్యాక్సిన్ తీసుకోవాలని మండల వైద్యాధికారి డాక్టర్ సాయి సింధు తెలిపారు,చిన్న శంకరంపేట మండలం లో కుక్క, పాము, కోతి కాటు, బాధితులు రోజురోజుకు పెరిగిపోతున్నారు, జూన్ ఒకటవ తేదీ నుండి ఇప్పటివరకు సుమారు 60 మంది వరకు కుక్కకాటు పాముకాటు బాధితులు ఆస్పత్రిలో చికిత్స పొందారు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుక్క పాము కోతికాటుకు సంబంధించి వ్యాక్సిన్లు అందుబాటులో ఉన్నాయి అని డాక్టర్ సాయి సింధు తెలిపారు ఈ సందర్భంగా మండల వైద్యాధికారి సాయి సింధు మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా పొలాల వద్దకు వెళ్లేవారు జాగ్రత్తగా వెళ్లాలని పాముకాటుకు గురికాకుండా చూసుకోవాలని పాము కాటేస్తే వెంటనే ఆసుపత్రికి వచ్చే చికిత్స చేయించుకోవాలని తెలిపారు. అదే విధంగా చిన్నపిల్లలను బయట ఆడుకోకుండా, ఒంటరిగా వదిలిపెట్టకూడదని జాగ్రత్తగా చూసుకోవాలని రోజు రోజుకు కుక్క కాటు బాధితులు పెరిగిపోతున్నారని కుక్క కాటు వేస్తే ఎవరు కూడా సొంత వైద్యం చేసుకోకూడదని ఆమె అన్నారు, కుక్క కాటు వేసిన ప్రాంతంలో సబ్బుతో కడగాలని ఎలాంటి నాటు వైద్యం చేయకుండా ఆసుపత్రికి వస్తే వ్యాక్సిన్ ఇవ్వడం జరుగుతుందని ఆసుపత్రిలో కుక్కకాటుకు, పాముకాటుకు, కోతి కాటుకు, సంబంధించిన వ్యాక్సిన్లు అందుబాటులో ఉన్నాయని ఆమె తెలిపారు.

## వేములవాడ ఏరియా ఆస్పత్రిలో అవినీతి అక్రమాలు



**–అవకతవకలపై సమగ్ర విచారణకు డిమాండ్‌లి....**

**–లిఆరోగ్య శాఖ కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన వైస్ చైర్మన్ రాకేష్....**

**వేములవాడ జూలై 19 ( మన వార్త ప్రతినిధి)**

వేములవాడ ఏరియా ఆసుపత్రిలో గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి, అవకతవకలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ రాష్ట్ర కమిషనర్ డా. ఎస్. సంగీత సత్యనారాయణను వారి కార్యాలయంలో వేములవాడ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ లిఖితపూర్వకంగా ఫిర్యాదు సమర్పించారు. ఆస్పత్రిలో జరిగిన అక్రమాలు, వైద్య సిబ్బంది నిర్లక్ష్యంతో రోగులకు తలెత్తిన ఇబ్బందులు, మౌలిక సదుపాయాల ఘోర లోపాలు తదితర అంశాలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చినట్లు సమాచారం. ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తూ, పేద రోగులను నష్టపెట్టే విధంగా కొనసాగిన అవినీతి వ్యవహారాలపై పూర్తిస్థాయి విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కమిషనర్ ఫిర్యాదు స్వీకరించి, సమగ్ర విచారణకు హామీ ఇచ్చినట్లు సమాచారం.

## మహిళలను ఆర్థికంగా అభివృద్ధి పరచడమే ప్రభుత్వ లక్ష్యం.ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 19( మన వార్త ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం లోని బూర్గంపహాడ్ వ్యవసాయ మార్కెట్ యార్డు నందు మరియు భద్రాచలం లోని గిరిజన భవన్లో ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి సంబరాలను ఘనంగా నిర్వహించారు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి పరచడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారుస్థానిక ఎమ్మెల్యేల అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీవో రాహుల్ తో కలిసి టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మహిళల సాధికారత కోసం ప్రభుత్వం చారిత్రక నిర్ణయాలుతీసుకుంటోందని మంత్రి పేర్కొన్నారు. వడ్డీ లేని రుణాలు, మహిళల కోసం ప్రత్యేకంగా రూపొందించిన బీమా భద్రత పథకాలు, ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, సబ్సిడీ బియ్యం వంటి పథకాలు నిజమైన సంక్షేమ పాలనకు నిదర్శనమని ఆయన వివరించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడం ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం పేదలకు రేషన్ కార్డులే ఇవ్వలేకపోయిందని, నేటి ఇందిరమ్మ ప్రభుత్వం మాత్రం రేషన్ కార్డుతో పాటు, ఆరోగ్యానికి హానికరమైన దొడ్డు బియ్యం స్థానంలో పోషక విలువలతో కూడిన సన్నబియ్యాన్ని అందించుతోందని మంత్రి అన్నారు. గిరిజన ప్రాంతాల్లో తాటాకు ఇళ్లను ప్రత్యక్షంగా పరిశీలించి, ప్రతి గూడెంకు విడతలవారీగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరుతో పేదల కష్టాలను తీర్చే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో నాగలక్ష్మి, డి ఎస్ఓ రుక్మిణి, భద్రాచలం తాసిల్దార్ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, మహిళా సమైక్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వల్లంపట్ల కేరళ మోడల్ స్కూల్లో ఘనంగా బోనాల సంబరాలు



**ఇల్లంతకుంట జులై 19 (మన వార్త ప్రతినిధి):**

తెలంగాణ సంస్కృతిలో భాగమైన బోనాల ఉత్సవాన్ని శనివారం ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల గ్రామంలోని కేరళ మోడల్ స్కూల్ లో బోనాల పండుగ ఘనంగా నిర్వహించామని కరస్పాండెంట్ శ్రీరాముల శ్రీధర్ అన్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల చిన్ననాటి నుంచే విద్యార్థిని విద్యార్థులకు సంస్కృతి సాంప్రదాయాల పై అవగాహన కలుగుతుందన్నారు. విద్యార్థులు బోనాలు ఎత్తుకొని విద్యార్థుల పోతరాజుల వేషధారణ విన్యాసాలు నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పాఠశాల నుంచి బోనాలు తీసుకొని పోచమ్మ గుడి వద్దకు వెళ్లి బోనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జాన్ థామస్ మీనా మేడం తో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ రైల్వే సమస్యలపై కేంద్ర మంత్రికి వివరించిన ఎంపీ డా.కడియం కావ్య



**–ఎంపీ డా.కడియం కావ్య విజ్ఞప్తి పట్ల సానుకూలంగా స్పందించిన రైల్వే మంత్రి...**

**హనుమకొండ జులై 19(మనవార్త ప్రతినిధి):**తెలంగాణలోని కీలకమైన జంక్షన్ అయిన కాజీపేటలో రైల్వే కనెక్టివిటీ మరియు సౌకర్యాలను మెరుగుపరచడంతో పాటు కాజీపేట డివిజన్ మరియు రైల్వే తయారీ యూనిట్ పనులు వేగవంతం చేయాలని రైల్వే మంత్రిని ఎంపీ డాక్టర్ కడియం కావ్య కోరారు. శనివారం కాజీపేట జంక్షన్‌లో రైల్వే మంత్రి అశ్విన్ వైష్ణవ్‌ను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అధికారికంగా కలిశారు. నియోజకవర్గ పరిధిలోని రైల్వే సంబంధిత సమస్యలను పరిష్కరించాలని కోరారు. పార్లమెంట్ నియోజకవర్గం లోని ప్రయాణికులకు రైల్వే మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు రైల్వే సమస్యలను పరిష్కరించడానికి త్వరిత చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రికి ఎంపీ సవివరంగా వినతి పత్రం అందజేశారు. ప్రధానంగాకొత్త రైల్వే డివిజన్ ఏర్పాటు,మల్టీమోడల్ కనెక్టివిటీ ఇనిషియేటివ్ కింద కాజీపేట రైల్వే స్టేషన్ దగ్గర బస్టాండ్ నిర్మాణం పూర్తి చేయాలని కోరారు. నష్కల్ నుండి హసన్‌పర్తికి మరియు నష్కల్ నుండి చింతలపల్లికి ప్రత్యామ్నాయ రైల్వే బైపాస్ ప్రతిపాదనలను పునఃపరిశీలించాలని అభ్యర్థించారు. అంతే కాకుండా కాజీపేటలోని రైల్వే తయారీ యూనిట్ ను త్వరగా పూర్తి చేయాలని మరియు భూమి కోల్పోయిన వారికి మరియు స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధిలో ప్రాధాన్యత ఇవ్వాలని రైల్వే మంత్రిని ఎంపీ కోరారు. వరంగల్ మరియు హైదరాబాద్ మధ్య పుష్-పుల్ లోకల్ రైలును ప్రారంభించాలని మరియు రైలు నంబర్ 11303/11304 ను పునరుద్ధరించాలని,జనరల్ కోచ్‌లను పెంచాలని,కాజీపేట టౌన్ స్టేషన్‌ను అప్‌గ్రేడ్ చేయడం ద్వారా కాజీపేటలో అధికారిక స్టాప్‌ను అందించాలని ఎంపీ అభ్యర్థించారు. ఖిలా వరంగల్ లెవల్ క్రాసింగ్ 63ఎ వద్ద రోడ్ అండర్ బ్రిడ్జి నుండి రోడ్ ఓవర్ బ్రిడ్జిని 350 మీటర్ల దూరంలో నిర్మించాలని ఆయా ప్రతిపాదనలను పునఃపరిశీలించాలని కోరారు. భూపాలపల్లిలో కొత్త రైల్వే స్టేషన్ మరియు వరంగల్, కాజీపేట, మరియు జమ్మికుంట లకు అనుసంధానించే రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రిని ఎంపీ కోరారు. వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య వినతి పట్ల కేంద్ర రైల్వే మంత్రి అశ్విన్ వైష్ణవ్ స్థానికులంగా స్పందించారు. త్వరలోనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వెల్లడించారు.

## కాంగ్రెస్ ది ప్రజా పాలన..టిఆర్ఎస్ ది కుటుంబ పాలన...



**-కాంగ్రెస్ ప్రభుత్వంలో అమలవుతున్న పథకాలు...**
**-గత ప్రభుత్వంలో అమలుకు నోచుకోని పథకాలు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 19 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి శనివారం రోజున భువనగిరి మండలంలోని అనంతారం , తాజ్ పూర్ , హన్మపురం , మన్నెవారిపంపు , వడపర్తి , బస్వాపురం , ముత్తిరెడ్డి గూడెం , గంగసానిపల్లి గ్రామాలలో పర్యటించి హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ (హెచ్ఎండిఎ) నిధుల ధ్వారా మంజూరైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని పథకాలు అమలవుతున్నాయని గత ప్రభుత్వంలో ఏ ఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇయ్యలేదని త్వరలో ప్రతీ మండలంలో నూతన రేషన్ కార్డులు అందజేస్తామన్నారు. గతంలో ఎన్నడు లేని విదంగా హెచ్ఎండీఏ నిధులు తీసుకొచ్చి భువనగిరి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఫోన్ ట్యాపింగ్ చేస్తుందని అనడం పట్ల టిఆర్ఎస్ వాళ్లకు మతి చెడి మాట్లాడు తున్నారని స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీకి ఎన్నికలలో ప్రజలు డిపాజిట్లు గల్లంతుచేసిన కేటీఆర్ కు ఇంకా బుద్ధి రాలేదని ఆయన విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వం భార్యాభర్తలు మాట్లాడుకున్న ఫోన్ కూడా ట్యాప్ చేశారని భువనగిరి ఎమ్మెల్యే విమర్శించారు. సినిమా హీరోయిన్ లు , రాజకీయ నాయకులు , రాజకీయ ప్రత్యర్ధులవి , హైకోర్టు జడ్జిల లాంటి వారి ఫోన్ ట్యాపింగ్ చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి సమస్య మీద స్పందిస్తుందని స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి , పలు గ్రామ శాఖ అధ్యక్షులు , నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెంట్ భారం కాదు బాధ్యత...



**-ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఆయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 19 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో హెల్మెట్స్ ని ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య బీర్ల శంకర్ లు కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఆయిలయ్య మాట్లాడుతూ సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు బీర్ల శంకర్ సొంత నిధులతో యాదగిరిగుట్ట పట్టణంలో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ భారం కాదు బాధ్యత అని , హెల్మెట్ తో ప్రాణానికి భద్రత అని అవగాహన కల్పిస్తూ వాహనదారులకు హెల్మెట్ లను పంపిణీ చేశామన్నారు. ఏదో ఒక రకంగా ప్రమాదానికి గురై ద్విచక్ర వాహనదారులు ప్రణాలు కోల్పోతున్నారని , ఇలా చనిపోతున్న వారిలో ఎక్కువగా హెల్మెట్ ధరించకుండా ప్రయాణించే వారేనని అన్నారు. ఈ కార్యక్రమంలో బీర్ల శంకర్ , మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతినిధులు పోలీసు ఉన్నతాధికారులు వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ నిధులతో బోర్ ఏర్పాటు...



**-కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్..**

**ఇల్లంతకుంట జులై 19 (మన వార్త ప్రతినిధి):** ఇల్లంతకుంట మండలంలోని రహీంఖాన్ పేట గ్రామంలో శనివారం ఎల్లమ్మ ఆలయం వద్ద కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ రూ. 2లక్షలు నిధులు మంజూరు చేయగా బీజేపీ మానకొండూరు నియోజకవర్గ కో కన్వీనర్ బత్తిని స్వామి ఆధ్వర్యంలో బోర్ వెల్ వేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు బండి సంజయ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలియజేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు,పెద్దమనుషులు,గౌడ యూత్ సభ్యులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ సర్వేక్షన్ లో జమ్మికుంట రాష్టంలో 17వ స్థానం..




**-మున్సిపల్ కమిషనర్, అధికారులను, సిబ్బందిని అభినందించిన సిడిఏంఏ...**

**జమ్మికుంట, జులై 19( మన వార్త ప్రతినిధి):** రాష్ట్రంలో ఉన్న 143 మున్సిపాలిటీల పరిధిలో గతంలో ఇంటిపన్ను వసూళ్లలో రెండు ఆర్థిక సంవత్సరాలు మొదటి సాధించి అరుదైన చరిత్ర సృష్టించిన జమ్మికుంట మున్సిపాలిటీ. శనివారం జమ్మికుంట మున్సిపాలిటీ స్వచ్ సర్వేక్షన్ లో రాష్ట్రంలో 17వ స్థానం సాధించడం అభినందనీయమని సిడిఏంఏ శ్రీదేవి మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్, అధికారులను, సిబ్బందిని అభినందించినట్లు కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ 2023 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలో 142 మున్సిపాలిటీలలో 92వ స్థానం, దేశంలో ఉన్న 4416 మున్సిపాలిటీలలో 1216వ స్థానంలో జమ్మికుంట మున్సిపాలిటీ నిల్వగా, 2024 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలో 143 మున్సిపాలిటీలకు జమ్మికుంట మున్సిపాలిటీ 17వ స్థానం, దేశంలో 4589 మున్సిపాలిటీలకు గాను జమ్మికుంట మున్సిపాలిటీ 217వ స్థానం సాధించడం హర్షణీయమని ఆయన అన్నారు. స్వచ్ సర్వేక్షన్ లో జమ్మికుంట 17వ స్థానంలో నిలిపే విధంగా కష్టపడ్డ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, గత పాలకవర్గ సభ్యులకు, మున్సిపల్ అధికారులకు, సిబ్బందికి కమిషనర్ మహమ్మద్ అయాజ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు పలువురు పాల్గొన్నారు.

## కాజీపేటలోని రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ను సందర్శించిన కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ మరియు బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి



**హనుమకొండ జిల్లా కాజీపేట్ జులై 19(మనవార్త ప్రతినిధి):**కేంద్ర రైల్వేలు సమాచార ప్రచార మరియు ఎలక్ట్రానిక్స్ సమాచార సాంకేతిక శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మరియు కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి,ఇతర ప్రముఖులు మరియు ప్రజా ప్రతినిధులతో కలిసి ఈరోజు అనగా జూలై 19,2025న కాజీపేటలోని రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ను సందర్శించారు.దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ.సికింద్రాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ శ్రీ భరతేష్ కుమార్ జైన్.దక్షిణ మధ్య రైల్వే ప్రధాన విభాగాల అధిపతులు మరియు ఇతర సీనియర్ అధికారులు కూడా పాల్గొన్నారు.ఈ సంధర్భంగా అశ్విని వైష్ణవ్ మీడియా ప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడుతూ కాజీపేటలోని మెగా రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ దాదాపు రూ.521 కోట్లతో అత్యాధునిక స్టేట్ ఆఫ్ ఆర్ట్ సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఈ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ కు సంబంధించిన నిర్మాణ పనులు ఈ సంవత్సరం డిసెంబర్ 2025 నాటికి పూర్తవుతాయని మరియు మొత్తం ప్రాజెక్ట్ 2026 చివరి నాటికి పూర్తవుతుందని ఆయన తెలియజేశారు.కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ అధిక సామర్థ్యాన్ని కలిగి ఉందని, కోచ్‌లు,ఇంజిన్లు మరియు మెట్రో రైళ్లను తయారు చేయడానికి అనువైన విధంగా రూపొందించబడిందని మరియు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌లో పనుల పురోగతి పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు.భారతదేశం త్వరలో భారీ రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ మరియు రైల్వే ఉత్పత్తి ఎగుమతి దేశంగా మారుతుందని ఆయన అన్నారు. కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజల చిరకాల స్వప్నాన్ని నెరవేర్చినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరియు కేంద్ర రైల్వే మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.కాజీపేటలో త్వరలో ప్రారంభం కానున్న రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మాణం జరుగుతుందని అన్నారు. కోచ్‌లను మాత్రమే కాకుండా ఇంజిన్లను కూడా తయారు చేస్తుందని ఆయన తెలియజేశారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా దాదాపు 3,000 మందికి ప్రత్యక్షంగా మరియు మరికొంత మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుందని ఆయన పేర్కొన్నారు.అంతేకాకుండా, తెలంగాణ రాష్ట్రంలోని 40 రైల్వే స్టేషన్లను అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద పునరాభివృద్ధి చేస్తున్నామని,వీటిలో వరంగల్ అమృత్ స్టేషన్‌తో సహా 3 స్టేషన్లను ఇటీవల ప్రధానమంత్రి ప్రారంభించారని తెలిపారు. ప్రధానమంత్రి మరియు రైల్వే మంత్రి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలోని రైల్వే మౌలిక సదుపాయాలు అపూర్వమైన అభివృద్ధిని చూస్తున్నాయని కేంద్ర మంత్రి పేర్కొన్నారు,అది వందే భారత్ రైళ్లు,విద్యుదీకరణ, కొత్త రైళ్లు,అమృత్ భారత్ స్టేషన్ పథకంలో నిర్మించ బడుతున్న స్టేషన్లు మొదలైనవి కావచ్చు.అంతకుముందు,గౌరవ కేంద్ర మంత్రులు రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్లో జరుగుతున్న నిర్మాణ పనులను పరిశీలించారు.వారు ప్రాజెక్ట్ పురోగతిని సమీక్షించారు మరియు నిర్మాణ స్థలంలో భద్రతా అంశాలను పరిశీలించారు.

## దాచారం ప్రభుత్వ పాఠశాలల్లో తనిఖీ చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి..



**ఇల్లంతకుంట జూలై 19 (మన వార్త ప్రతినిధి):**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం దాచారం గ్రామంలోని శనివారం మండల ప్రాథమిక పాఠశాల ను సందర్శించిన జిల్లా విద్య శాఖ అధికారి వినోద్ కుమార్.యు డైస్ ప్లస్ ప్రకారం పిల్లలు ఉన్నారా లేదా అని,పాఠశాల స్థితిగతులను పరిశీలించి అన్ని క్లాసులు సందర్శించి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను అడిగి తెలుసుకుని సంతృప్తి చెందాడు,మధ్యాహ్న భోజన వంటగదిని పరిశీలన చేసి మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలని ఉపాధ్యాయులకు సూచన చేశారు.అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వెళ్లి బోనాల పండుగ నిర్వహిస్తున్న కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపి విద్యార్థులు మంచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని 2025-26 విద్యా సంవత్సరంలో మొదటి స్థాయి ర్యాంకులు సాధించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల గౌడ్,ప్రాథమిక పాఠశాల అధ్యాపక బృందం,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాణి,జిల్లా పరిషత్ పాఠశాల అధ్యాపక బృందం,మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్,ఎంపీడీఓ చంద్రకళ,గ్రామ పంచాయతీ సెక్రటరీ అంజలి,విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్వర్ణగిరి శ్రీనివాసుడికి ఘనంగా వసంతోత్సవ సేవ



**-స్వర్ణగిరి జల నారాయణుడికి ఘనంగా నక్షత్ర హారతి సమర్పణ...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 19 / మన వార్త జిల్లా ప్రతినిధి**


తెలంగాణ యాదాద్రి తిరుమల శ్రీ స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో శనివారం రోజు ఉదయం 6 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్ప మాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారుఉదయం 7 గంటలకు స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు.స్వర్ణగిరి దివ్యక్షేత్రం లో శ్రీ అష్టలక్ష్మి మండపంలో శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పంచామృతములు , పసుపు , సుగంధ ద్రవ్యాలతో వసంతోత్సవ సేవను శోభాయ మానంగా నిర్వహించడం జరిగింది. అనంతరం అర్చక స్వాములు కర్పూర మంగళహారతులను సమర్పించారు. అనంతరం మన్యు సూక్త హెూమాన్ని నిర్వహించారు. ఉదయం 10:30 లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి స్వామివారి నిత్య కళ్యాణ మహెూత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాల మంగళ వాయిద్యాల నడుమ ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వర్ణగిరి శ్రీవారి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం స్వామివారిని మాడ వీధులలో విహరిస్తూ భక్తుల గోవింద నామాలతో తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారు జాజ్వల్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమివ్వగా ఆలయ అర్చకులు స్వామివారికి మంగళహారతులను సమర్పించారు. అనంతరం ఆలయ ఆవరణలో కొలువుదీరి ఉన్న జల నారాయణయుడికి ఆలయ అర్చకులు నక్షత్ర హారతిని సమర్పించారు. ఈరోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

## కొత్తపల్లి హైస్కూల్లో ముందస్తు బోనాల పండుగ ఉత్సవాలు..




**జమ్మికుంట, జులై 19( మన వార్త ప్రతినిధి):** మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి లోని జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు ముందస్తు బోనాల పండుగ ఉత్సవాలను ను ఘనంగా జరుపుకున్నారు. ఉపాధ్యాయుల సహకారముతో బోనాలను వండి పక్కనే ఉన్న అమ్మవారి ఆలయంలో బోనాల నివేదనము చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం మొదటి సారని,చాలా సంతోషాన్ని కలిగించిందని విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాల ఆవరణములో జరిగిన సంబరాలలో విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించే పాటలతో కోలాటం కార్యక్రమం నిర్వహించారు. బోనాల పండుగ తెలంగాణ సంస్కృతిలో భాగమని,తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుకోవడానికి తెలంగాణ సంస్కృతిని తెలుసుకోవడానికి ఇటువంటి పండుగలు ఎంతో దోహదం చేస్తాయని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జరీనా అంజుమ్ విద్యార్థులకు వివరించారు. మధ్యాహ్న భోజనములో మధ్యాహ్న భోజనముతో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులందరికీ మిఠాయిలను అందించారు. అనంతరము మెహందీ సెలబ్రేషన్ కార్యక్రమాన్ని పాఠశాల ఆవరణములో నిర్వహించగా విద్యార్థినీలు ఆ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రతియేట ఆషాడ మాసములో తెలుగింటి ఆడపడుచులందరు గోరింటాకు పెట్టుకోడం అనవాయితీగా వస్తుందని ఈ కాలములో వర్షాలు బాగా కురువడం వలన స్త్రీల కాళ్ళల్లో రోగకారక క్రిములు చేరి అనారోగ్యాన్ని కలిగిస్తాయని అటివంటి క్రిములు దరిచేరకుండా గోరింట పనిచేస్తుందని, అంటే ఇందులో ఆరోగ్య సూత్రాలు కూడా దాగి ఉన్నాయని ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాజేందర్, రమేష్,సంతోష్ కుమార్, అవినాష్,స్రవంతి,రేణుక, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బీసీ విద్యార్థులపై వివక్ష ఎందుకు



**హనుమకొండ జులై 19(మనవార్త ప్రతినిధి):**పూలే విదేశీ విద్యాజ్యోతి పథకం కింద విదేశాలకి పంపే బీసీ విద్యార్థుల సంఖ్యను పెంచకుండా బిసి విద్యార్థులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివక్ష చూపుతున్నారని బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు విమర్శించినారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ వ్రాస్తూ పూలే విదేశీ విద్యాజ్యోతి పథకం క్రింద ప్రతి సంవత్సరం విదేశాలకు పంపే బీసీ విద్యార్థుల సంఖ్యను 300 నుండి 800 కు పెంచే ప్రతిపాదిత ఫైల్ బిసి సంక్షేమ శాఖ నుండి పది నెలల క్రితమే సీఎంఓ వచ్చినా ఆ ఫైల్ పై సంతకం పెట్టకుండా ముఖ్యమంత్రి ఎందుకు తాత్సారం చేస్తున్నారని విమర్శించారు. విదేశాలకు వెళ్లే ఎస్సీ విద్యార్థుల సంఖ్య 210 నుంచి 500 కు పెంచటాన్ని ఆహ్వానిస్తున్నాం కానీ బీసీ విద్యార్థుల సంఖ్యను పెంచకపోవటం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.పూలే విదేశీ విద్యా జ్యోతి పథకం కింద విదేశాలకు వెళ్లే బిసి విద్యార్థులు 1:20 నిష్పత్తిలో పోటీ పడుతున్న నేపథ్యంలో బీసీ విద్యార్థుల సంఖ్యను పెంచకుండా ప్రభుత్వము బీసీ విద్యార్థులకు అన్యాయం చేస్తుందని అభిప్రాయపడినారు కులగణనపైన 42 శాతం రిజర్వేషన్ల పైన గంభీరమైన ఉపన్యాసాలు ఇచ్చే ముఖ్యమంత్రి బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వకుండా విదేశాలకు వెళ్లే విద్యార్థుల సంఖ్యను పెంచకుండా బీసీ విద్యార్థులకు అన్యాయం చేస్తూ సామాజిక న్యాయం గురించి మాట్లాడుతున్నారని విమర్శించారు.బీసీ విద్యార్థులను విదేశాలకు పంపే సంఖ్యను పెంచే ఫైలుపై ముఖ్యమంత్రి సంతకం చేయకపోతే ముఖ్యమంత్రి వైఖరిని ప్రజల్లోకి తీసుకెళ్తామని ముఖ్యమంత్రికి రాసిన లేఖలో ప్రస్తావించారు.

## దాచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బోనాల పండుగ సంబరాలు...



**ఇల్లంతకుంట జులై 19 (మన వార్తా ప్రతినిధి ):**

ఇల్లంతకుంట మండలం దాచారం గ్రామంలోని శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ సాంస్కృతిక పండుగ బోనాల పండుగ అత్యంత వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించడం జరిగింది.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొట్ట మొదటిసారిగా బోనాల పండుగ నిర్వహించడం జరిగింది.పసుపు కుంకుమలతో విద్యార్థులు బోనాలను అలంకరించి పోతరాజుల విన్యాసాలతో అంగరంగ వైభవంగా అత్యంత కనుల పండుగగా పోచమ్మ దేవాలయం వద్దకు వెళ్లి అమ్మవారికి బోనం సమర్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాణి,సీనియర్ ఉపాధ్యాయులు నరేందర్ రెడ్డి,శ్రీను,దావీద్,సురేష్,శ్రవణ్,ఆనంద్,సంజీవ్,ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు చంద్రశేఖర్ యాదవ్,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రైల్వే ఇంటిగ్రేటెడ్ కోచ్‌ఫ్యాక్టరీలో 50శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలి



**కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కర్ర హరీష్‌రెడ్డి**

కాజీపేట్ మండలం జులై 19(మనవార్త ప్రతినిధి):కాజీపేట ఆయోధ్యపురంలో ఏర్పాటు చేస్తున్న రైల్వే ఇంటిగ్రేటెడ్ కోచ్ ఫ్యాక్టరీలో 50శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కర్ర హరీష్‌రెడ్డి డిమాండ్ చేశారు. కాజీపేటలో శనివారం కేంద్ర రైల్వేశాఖా మంత్రి అశ్వినివైష్ణవ్‌తోపాటు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పర్యటించి,కోచ్ ఫ్యాక్టరీ పనులను,ఇతర అభివృద్ధి పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా నాయకులు కర్ర హరీష్ రెడ్డి, గ్రేటర్ వరంగల్ 45వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సట్ల సదానందం, అయోధ్యపురం గ్రామ పార్టీ అధ్యక్షుడు విరాట్ శ్రీను,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు బస్కె ప్రణయ్,యూత్ కాంగ్రెస్ కాజీపేట మండల అధ్యక్షుడు భోగి కృష్ణ,యువనాయకులు,స్థానికులు అక్కడికి చేరుకుని ఆందోళన చేపట్టగా పోలీసులు అడ్డుకున్నారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాట్లాడుతూ.కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీకి స్థానికులే అత్యంత విలువైన భూములు ఇచ్చారని, ఇందులో 50శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలని డిమాండ్ చేశారు.అంతేగాకుండా,ఇప్పటికీ పలువురు భూ నిర్వాసితులకు నష్టపరిహారం ఇవ్వలేదని,వెంటనే వారికి పరిహారం ఇవ్వాలని అన్నారు.కాజీపేట డివిజన్ వెంటనే ఏర్పాటు చేయాలన్నారు.అన్ని అర్హతలున్నా కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపడం మానుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.దీంతో వెంటనే అప్రమత్తమైన పోలీసులు వారిని అడ్డుకున్నారు.

## శ్రీకృష్ణవేణి పాఠశాలలో ఘనంగా బోనాల ఉత్సవాలు...




**-చేగుంట జూలై 19 ...**
**(మన వార్త ప్రతినిధి నరేందర్)**

చేగుంట మండల కేంద్రంలోని శ్రీకృష్ణవేణి పాఠశాల హైస్కూల్లో శనివారం తెలంగాణ రాష్ట్ర పండుగ అయిన బోనాల పండుగ సందర్భంగా పురస్కరించుకొని బోనాలు ఘనంగా నిర్వహించారు ఆషాడమాసం సందర్భంగా పాఠశాలలో బోనాల ఉత్సవాలను తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా, సాంప్రదాయ దుస్తులతో ఘనంగా నిర్వహించారు, అమ్మవారి వేషధారణ, పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల శిగాలు, డప్పు చప్పుల మధ్య ఘనంగా నిర్వహించారు, స్థానిక పాఠశాల నుండి బోనాల ఊరేగింపు నిర్వహించి అమ్మవారికి సమర్పించుకొని మొక్కలు చెల్లించుకున్నారు ఈ కార్యక్రమంలో నాగరాజు పాఠశాల ప్రిన్సిపల్ రామకృష్ణ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఉచితంగా సహాయ ఉపకరణాలు...



**-సహాయ ఉపకరణాల ఫిజికల్ వెరిఫికేషన్...**
**-జిల్లా స్థానిక సంస్థల కలెక్టర్ భాస్కరరావు...**
**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 19 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉన్న దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు ఉచితంగా మంజూరు చేయడానికి గాను అర్హత కలిగిన దివ్యాంగులను వారికి కావాల్సిన ఉపకారణాల కొరకై ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న దివ్యంగులకు శనివారం రోజు జిల్లా కమిటీ చైర్మెన్ , అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ భాస్కర్ రావు ఆధ్వర్యంలో సహాయ ఉపకరణాల అప్లికేషన్స్ స్క్రూటినీ మరియు ఫిజికల్ వెరిఫికేషన్ చేయటం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా స్క్రీనింగ్ కమిటీ సభ్యులు , జిల్లా సంక్షేమ అధికారి కె. నరసింహ రావు , డీఆర్డీవో నాగిరెడ్డి , డీఎంఎచ్ఓ డాక్టర్ మనోహర్ , డి టి ఓ సాయి క్రిష్ణ , సూపరిండెంట్ జిల్లా శశికళ , జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఓటరు నమోదులో చేర్పు మార్పులను డిస్పోజ్ చేయాలి...




**-రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి...**
**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 19 / మన వార్త జిల్లా ప్రతినిధి**

సోషల్ సమ్మరీ రివిజన్ 2025 సంవత్సరానికి సంబంధించిన ఫారం-6 , 7 , 8 (క్లెయిమ్స్ , అబ్జెక్షన్స్ ) లో పెండింగ్ ఉన్నవి త్వరితిగతిన పరిశీలించి వెంటనే డిస్పోజ్ చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం రోజు రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి హైదరాబాద్ నుండి తీసుకున్న వీడియో కాన్ఫరెన్స్ లో యాదాద్రి భువనగిరి జిల్లా నుండి రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గం 94 , ఆలేరు నియోజకవర్గం 97 కు సంబంధించిన క్లెయిమ్స్ , అబ్జెక్షన్స్ నూతన ఓటరు నమోదు , సవరణ , తొలగింపు , బదిలీ , ఫొటో మార్పిడి , మరణించిన వారిని తొలగించుట తదితర సవరణలను త్వరగా పరిశీలించి డిస్పోజ్ చేయాలని సంబంధిత అధికారులకు తెలిపారు. నిష్పక్షపాతంగా , బాధ్యతాయుతంగా , పార దర్శకంగా విధులు నిర్వహించాలని అన్నారు. ఈమేరకు ప్రజలకు అవగాహన కల్పించాలని , అర్హులందరూ ఓటరు జాబితాలో చేరేలా చైతన్యపరచాలన్నారు. ఈ నెల 3 నుండి 17 వ తారీఖు వరకు జరిగిన బూత్ లెవెల్ ఆఫీసర్స్ కు నేషనల్ లెవెల్ ట్రైనింగ్ లో ఎవరైనా పాల్గొనక పోతే వారికి ఈ నెల 23 న ట్రైనింగ్ నిర్వహించి అవగాహన కల్పించాలన్నారు. బూత్ లెవెల్ ఆఫీసర్ తో త్వరతగతిన పరిశీలించి వెంటనే ఎప్పటికపుడు డిస్పోజ్ చేయాలన్నారు. ఈనాటి వీడియో కాన్ఫరెన్స్ లో ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్స్ , ఎలక్షన్ డి.టి.లు , ఎలక్షన్ సూపరింటెండెంట్ కృష్ణ , ఎలక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.


## ఐక్యత ఫౌండేషన్ సహకారంతో నిర్మించిన ఉచిత తాగునీటి శుద్ధి కేంద్రం



**కల్వకుర్తి.జూలై 19 మన వార్త ప్రతినిధి**

కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండల కేంద్రంలోని గానుగట్టు తండాలో నిరుపేద ప్రజల కోసం ఐక్యత ఫౌండేషన్ సహకారంతో ఉచిత తాగునీటి శుద్ధి కేంద్రం మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభించడం జరుగుతుంది ఇట్టి కార్యక్రమానికి ఆదివారం నాడు అనగా రేపు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి.ఓ.ఓ. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరు కావడం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమం ఉదయం 10 గంటలకు వెల్దండ మండలం గానుగట్టు తండా రావాలని ఇట్టి కార్యక్రమాన్ని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు.కార్యకర్తలు,అభిమానులు శ్రేయోభిలాషులు ప్రతి ఒక్కరూ తప్పక పాల్గొని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి.ఓ.ఓ. సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి కోరడం జరిగింది.

## భూభారతి దరఖాస్తుదారులు మధ్యవర్తిత్వం లేకుండా నేరుగా రండి...




**-పైరవికారులను మధ్యవర్తులను సంప్రదించకుండా నేరుగా వచ్చి సమస్యను పరిష్కరించుకోండి తహసిల్దార్ శ్రీకాంత్...**
**చేగుంట జూలై 19 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

భూభారత్ రెవెన్యూ సదస్సు లో భాగంగా ఆర్థిదారులకు చేగుంట తహసిల్దార్ శ్రీకాంత్ తన కార్యాలయం నుండి నోటీసులను జారీ చేశారు, నోటీసులపై ఆర్జీదారులు పైరవికారులను కానీ మధ్యవర్తులను కానీ తీసుకురావద్దని నేరుగా రెవెన్యూ అధికారులను సంప్రదించి తమ సమస్యను పరిష్కరించుకోవాలని నోటీసులో పేర్కొనడంతో ఆ నోటీసు మొత్తం వైరల్ గా మారింది, ఈ సందర్భంగా తహసిల్దార్ శ్రీకాంత్ మాట్లాడుతూ భూపతి రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు సమస్యలను పరిష్కరించుకునేందుకు ఎలాంటి పైరవీలు చేయకూడదని అదే విధంగా మధ్యవర్తిత్వం కూడా తీసుకురాకూడదని ఆయన దరఖాస్తుదారులకు సూచించారు, నేరుగా రెవెన్యూ కార్యాలయానికి వచ్చి, రెవెన్యూ అధికారులను సంప్రదించి తమ సమస్యను పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు.

## జమ్మికుంట మినీ లేదర్ పార్క్ చర్మ కార్మికుల సంఘం నూతన కమిటీ ఎన్నిక..



**జమ్మికుంట, జులై 19( మన వార్త ప్రతినిధి):**

జమ్మికుంట మినీ లెదర్ పార్క్ చర్మ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా పాత కమిటీని రద్దు చేస్తూ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు గౌరవ అధ్యక్షులుగా మొలుగూ రాజు, జన్న కొండయ్య అధ్యక్షులుగా రామంచ రాజారాం ప్రధాన కార్యదర్శిగా మడిపల్లి రమేష్ ఉపాధ్యక్షులుగా మారేపల్లి పోశెట్టి గాదపాక భూమయ్య సముద్రాల రవి పులి వీరస్వామి సంయుక్త కార్యదర్శిగా ఈదునూరి సరోజన మంద రాధ మడిపల్లి లక్ష్మి ప్రచార కార్యదర్శిగా ఈదునూరి కిషోర్ కోశాధికారిగా చిట్యాల మొగిలి ముఖ్య సలహాదారులుగా రాచపల్లి మనేష్ శనిగరపు సంపత్ మారెపల్లి ఎమ్మెలా కార్యవర్గ సభ్యులుగా మడి పల్లి రాజేంద్రప్రసాద్ సదిరపు రమేష్ ఇల్లందుల రాజేందర్ మారపల్లి శ్యామ్ రామంచ అనిల్ మారపల్లి శారద కుమ్మరి కల గుల్లి రామయ్య వడ్లూరి రమేష్ మొలుగురి శ్రీనివాస్ వడ్లూరు సతీష్ మొలుగు మల్లయ్య తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# స్టెల్లా మెరీస్ పాఠశాలను సందర్శించిన విద్యాధికారి




**-క్రమశిక్షణతో కూడిన విద్య స్టెల్లా మెరిస్ తోనేసాధ్యం - సిస్టర్ సుమలత...**
**(బూర్గంపహాడ్ / మనవార్త, జులై,18 )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల పరిధిలోని మొరంపల్లిబంజరలో గల స్టెల్లా మెరిస్ పాఠశాలను బూర్గంపాడు మండల విద్యా అధికారి సందర్శించి విద్యార్థులను ఆయా తరగతుల లీడర్లుగా నియమించారు. స్టెల్లా మెరిస్ పాఠశాల సువిశాలమైన ఆహ్లాదకర వాతావరణంలో విశాలమైన తరగతి గదులలో అదునాతన విద్య బోధనలో గత దశాబ్ద కాలం నుండి మారుమూల ప్రాంత విద్యార్థిని విద్యార్థులు పట్టణాలకు వెళ్లకుండా అతి తక్కువ ఫీజుతో నాణ్యమైన విద్యను అందిస్తున్న స్టెల్లా మేరీ స్కూల్ యాజమాన్యాన్ని మరియు ప్రిన్సిపాల్ సిస్టర్ సుమలతను మండల విద్యాధికారి ప్రశంసించారు. ఈ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు మంచి క్రమశిక్షణ కలిగి ఉన్నారని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సుమలత మాట్లాడుతూ మా పాఠశాలను సందర్శించి మావిద్యార్థులను లీడర్లుగా నియమించి వారికి సలహాలు సూచనలు తెలియజేసినందుకు మండల అధికారి సింహారాజుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్య బోధనలో ప్రతి ఒక్క విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్న ఉపాధ్యాయ బృందానికి ధన్యవాదాలు తెలిపారు.

## ఇల్లంతకుంట 7వ వార్డులో పందుల సమస్యతో ప్రజల ఇబ్బందులు...



**ఇల్లంతకుంట జూలై 19 (మన వార్త ప్రతినిధి):**
ఇల్లంతకుంట మండల కేంద్రంలోని 7వ వార్డులో కొన్ని రోజుల క్రితం కురిసిన వర్షాల కారణంగా పలు ప్రాంతాల్లో మురికి నీరు నిలిచిపోయి మురికి అడ్డాలుగా మారిపోయాయి.మురికి నీటిలో పందులు స్వేచ్ఛగా సంచరిస్తూ చుట్టుపక్కల ప్రాంతాలను దుర్గంధంగా మార్చుతున్నాయి.ఈ మురికి పరిస్థితుల కారణంగా దోమలు విపరీతంగా పెరిగి,స్థానికంగా వైరల్ జ్వరాలు వ్యాపిస్తున్నాయి.దాదాపు ప్రతి ఇంట్లో ఒక్కరికి అయినా జ్వరాలు వస్తున్నాయని నివాసితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రజలు ఇప్పటికే స్థానిక అధికారులను అనేక మార్లు అప్రమత్తం చేసినప్పటికీ,ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించకపోవడంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు.తక్షణమే డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని,పందుల ఉనికిని నియంత్రించాలని,దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## బ్రిలియంట్ గ్రామర్ పాఠశాలలో బోనాల పండుగ సంబురాలు...



**పెబ్బేరు.జూలై19 (మన వార్త ప్రతినిధి)**
ఆషాఢ మాసం బోనాల పండుగ సందర్భంగా శనివారం పాఠశాలలో బోనాల పండుగ సంబురాలు నిర్వహించారు.పెబ్బేరు పట్టణంలోని బ్రిలియంట్ గ్రామర్ పాఠశాలలో విద్యార్థినులు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయం ప్రతిబింబెంచేలా బోనాలను అలంకరించి గ్రామదేవతలకు సమర్పించారు.అదేవిధంగా పాఠశాల ఆవరణలో జానపద గేయాలకు విద్యార్థులు, ఉపాధ్యాయుల బృందం నృత్యాలు చేసి బోనాల పండుగ సందడి చేశారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు

## హరిహర వీర మల్లు అభిమానులకు శుభవార్త.. తెలంగాణలో ప్రీమియర్ షోలు




హరిహర వీర మల్లు అభిమానులకు శుభవార్త.. తెలంగాణలో ప్రీమియర్ షోలు పడనున్నాయి. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న 'హరిహర వీరమల్లు' ఈ నెల 24వ తేదీ విడుదల కానుంది.ఈ క్రమంలో ఫ్యాన్స్‌కు నిర్మాత ఏఎమ్ రత్నం గుడ్‌న్యూస్ చెప్పారు.23న రాత్రి 9, 9.30 గంటలకి రెండు తెలుగు రాష్ట్రాల్లో పెయిడ్ ప్రీమియర్ షోల్ ప్లాన్ చేసినట్లు తెలిపారు. ఈ అప్‌డేట్‌తో అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జ్యోతికృష్ణ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో నిధి అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తుంది. ఇక అటు హరిహర వీరమల్లు సినిమాకు గుడ్ న్యూస్. హరిహర వీరమల్లు సినిమా టికెట్ రేట్లు పెంచేందుకు అనుమతి ఇచ్చింది ఏపీ ప్రభుత్వం. సింగిల్ స్ర్కీన్ థియేటర్లలో టికెట్‌పై రూ. 100 నుంచి రూ.150 వరకు పెంచుకుండెకు అనుమతి ఇచ్చారు. మల్టీప్లెక్స్‌లలో టికెట్‌పై రూ.200 వరకు పెంచుకునేందుకు అనుమతి ఇచ్చింది ఏపీ ప్రభుత్వం.

## చిల్కానగర్ లో భారీ వర్షం లోతట్టు ప్రాంతాలు జలమయం



**-ఇండ్లలోకి వరద నీరు, ఇబ్బంది పడుతున్న ప్రజలు ...**
**చిల్కానగర్, జులై 19, మన వార్త**
చిల్కానగర్ లో శనివారం రోజున కురిసిన భారీ వర్షానికి పలు కాలనీలు జలమయమయ్యాయి. చిల్కానగర్ లోని పాత కల్లు కాంపౌండ్ పక్క వీధి వర్షపు నీరుతో పూర్తిగా నిండిపోయింది. ఈ సందర్భంగా బస్తీవాసులు మాట్లాడుతూ వర్షం వచ్చిన ప్రతిసారి వీధి మొత్తం చెరువుగా మారి ఇళ్లల్లోకి నీరు వస్తుందని బస్తీ వాసులు ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడంలేదని, ఇకనైనా అధికారులు ప్రజాప్రతినిధులు కల్పించుకొని సమస్యను పరిష్కరించాలని కోరారు.

## యువత జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలి..




**– బిఆర్ఎస్వి టౌన్ ప్రెసిడెంట్ కొమ్ము నరేష్...**
**జమ్మికుంట, జులై 19( మన వార్త ప్రతినిధి):**
కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలోని సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్లో ఈ నెల 21 సోమవారం రోజున హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని బిఆర్ఎస్వి టౌన్ ప్రెసిడెంట్ కొమ్ము నరేష్ ఓ ప్రకటనలో తెలిపారు. హుజురాబాద్ నియోజవర్గం లో ఉన్నటువంటి నిరుద్యోగులు టెన్త్, ఇంటర్మీడియట్,డిగ్రీ,పీజీ,బీటెక్, చదువుకున్న ప్రతి ఒక్కరూ దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుకోవడం జరుగుతుంది వారు తెలిపారు. అదేరోజు రిక్రూట్మెంట్ కూడా చేయడం జరుగుతుందని, 70 కంపెనీలు 3000 ఉద్యోగాలు తీసుకురావడం జరుగుతుందని, హుజురాబాద్ లో ఉన్నటువంటి యువతి యువకులు నిరుద్యోగులై ఉన్న చదువుకున్న వారి కోసం హుజురాబాద్ ఎమ్మెల్యే ప్రతి ఒక్కరూ ఉద్యోగం చేసుకోవాలని అందుకోసం ఈ జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని, కాబట్టి నిరుద్యోగులు వినియోగించుకోవాలని వారు యువతి యువకులను ఈ సందర్భంగా కోరారు. నిరుద్యోగుల తరపున బిఆర్ఎస్వి తరపున ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకోవడం జరుగుతుంది ఇలాంటి సేవలు మరెన్నో చేయాలని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరుగుతుందని అన్నారు.

## శాటిలైట్ పార్టనర్ ని లాక్ చేసిన మిరాయ్




కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో టాలీవుడ్ యువ నటుడు తేజా సజ్జా తన తదుపరి ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ ని ప్రకటించిన సంగతి అందరికి తెలిసిందే. ఈ చిత్రానికి మూవీ మేకర్స్ 'మిరాయి' అనే టైటిల్ ని లాక్ చేసారు.ఈ పాన్-ఇండియా యాక్షన్-అడ్వెంచర్ చిత్రం తేజా సజ్జాని సూపర్ యోధా పాత్రలో చూపించనుంది. తాజాగా మూవీ మేకర్స్ ఈ సినిమా యొక్క శాటిలైట్ రైట్స్ ని ప్రముఖ ఎంటెర్టైన్మెంట్ ఛానల్ స్టార్ మా సొంతం చేసుకున్నట్లు ప్రకటించారు. ఈ విషయాన్ని తెలియజేసేందుకు చిత్ర బృందం సోషల్ మీడియాలో సరికొత్త పోస్టర్ ని విడుదల చేసింది. రాకింగ్ స్టార్ మనోజ్ మంచు విలన్ పాత్రలో నటిస్తున్నారు.రితికా నాయక్ ప్రముఖ మహిళ ప్రధాన పాత్రలో నటించారు. ఈ చిత్రం యొక్క సాంకేతిక సిబ్బందిలో సినిమాటోగ్రఫీని నిర్వహించి, స్ర్కీన్ ప్లే రాసిన కార్తీక్ ఘట్టమనేని, డైలాగ్స్ రాసిన మణిబాబు కరణితో పాటు స్ర్కీన్ ప్లే రాశారు. గోవ్రా హరి సంగీతాన్ని అందిస్తుండగా, శ్రీ నాగేంద్ర తంగాలా ఈ చిత్రానికి ఆర్ట్ డైరెక్టర్. ఈ సినిమని టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై నిర్మిస్తున్నారు. ఈ చిత్రం సెప్టెంబర్ 5న 2డి మరియు 3డి ఫార్మాట్లలో 8 వేర్వేరు భాషలలో ప్రపంచవ్యాప్తంగా గొప్ప విడుదల కానుంది.